

సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 08-3-2026 పేజీలు : 6


కల్హేర్ 7 మార్చి ప్రజా జ్యోతిః

తెలంగాణలో రాష్ట్రంలో వేసవి భగభగలు మొదలయ్యాయి. ఫిబ్రవరి వరకు కాస్త అటు ఇటుగా ఉన్న వాతావరణం, మార్చి మొదటి వారం ముగిసేసరికి తన విశ్వరూపాన్ని చూపిస్తోంది.: ఉదయం 8 గంటలకే భానుడు ప్రతాపం చూపిస్తుండటంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.భాగ్యనగరంలోభానుడి మంటలు!హైదరాబాద్‌లో నేడు ఆకాశం చాలా క్లియర్‌గా ఉంటుంది, అంటే మేఘాల జాడ అస్సలు ఉండదు. దీనివల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకడంతో వేడి ఎక్కువగా అనిపిస్తుంది. మధ్యాహ్న సమయానికి నగరంలో ఉష్ణోగ్రతలు 35డిగ్రీజ దాటే అవకాశం ఉంది. గాలిలో తేమ శాతం కేవలం 20% కన్నా తక్కువగా ఉండటం వల్ల చర్మం పొడిబారిపోయి, వాతావరణం ఉక్కపోతగా కాకుండా డ్రైగా అనిపిస్తుంది.

మిగతా 3లో...

# ఎండలు..బాబోయ్

- అత్యవసరం అయితే తప్పా బయటకు రావద్దు
- వాతావరణ శాఖ సీరియస్ హెచ్చరికలు జారి
- సాధ్యమైన వరకు వదులు దుస్తులు. గొడుగు ఉపయోగించాలి



## అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాపై కఠిన చర్యలు

- జిల్లాలో వాల్టా చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి
- అక్రమ రవాణా వాహనాలపై మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

6 లో..



## ప్రణాళికతోనే ప్రజాపాలన-ప్రగతి



- ఖేడ్ మున్సిపల్ లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం
- ఎంపీససురేష్ కుమార్ శెట్కార్ ,ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

మిగతా 5లో...



## దండాలు దండాలు దయగల్ల తల్లి

- జాతర ఏర్పాట్లను పరిశీలించిన తూప్రాన్ డిఎస్పి
- తునికిలో ఘనంగా అగ్నిగుండాలు - బోనాలు
- భారీగా తరలివచ్చిన భక్తులు

# పట్టా భూముల్లోకి టీజీఐసి భూముల నుంచి వెళ్లొద్దంటూ అధికారుల హెచ్చరికలు

**- కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి అనుకొని ఉన్న పట్టా భూముల్లోకి పరిశ్రమ భూముల్లో నుంచి రహదారి**



**మనోహరాబాద్, మార్చ్, 07 ( ప్రజా జ్యోతి):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ టి జి ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో ఆనుకొని ఉన్న పట్టా భూముల్లోకి ఏదేచ్చగా ఐల అధికారులు రోడ్డు రవాణా మార్గం నిర్వహిస్తున్నారు. ఇలా రోడ్డు మార్గంతో భూములు అమ్ముకోనికి కోట్లాది రూపాయల విలువతో భూముల విలువ పలుకుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. పక్క గ్రామమైన రంగయ్యపల్లి, కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి ఆనుకొని ఉండడంతో భూములకు ఈ పరిశ్రమల నుంచే రంగయ్యపల్లి పట్టా భూముల్లోకి రవాణా మార్గం ఏర్పాటు చేసుకున్నారు. చిత్తశుద్ధి లేని ఐల అధికారులు పట్టించుకోకపోవడం ఇలా పట్టా భూముల్లోకి ఎన్నో రహదారులు మార్గాలు ఎంచుకొని పరిశ్రమలను చూపించి భూములు అమ్ముతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. టీజీఐసీ వారు చర్యలు చేపట్టి వెంటనే రంగేపల్లి గ్రామ శివారు అయినా పారిశ్రామిక ప్రాంతానికి అనుకున్న భూముల పట్టా భూములకు రహదారి లేకుండా కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. వీలైనంత త్వరగా టిజిఐసి అధికారులు స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**ఐల మేనేజర్ దుర్గాప్రసాద్ వివరణ :** కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి అనుకొనున్న రంగాయపల్లి శివారు భూములకు పట్టా భూములకు కొండాపూర్ పరిశ్రమల నుంచి రోడ్డు మార్గం ఏర్పాటు చేయడంతో ఇష్ట రీతిలో మట్టిదంధతో పాటు పొలాల్లోకి వెళ్ళడానికి ఇతర పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేసిన వారు వెళ్లేందుకు రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకొని కార్లలో పెళ్లి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంపై ఐల మేనేజర్ దుర్గాప్రసాద్ ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా తన వంతు బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.



# దండాలు దండాలు దయగల్ల తల్లి

**- జాతర ఏర్పాట్లను పరిశీలించిన తూప్రాన్ డిఎస్పి -తునికిలో ఘనంగా అగ్నిగుండాలు - బోనాలు**

**-భారీగా తరలివచ్చిన భక్తులు**





**కౌడిపల్లి, ప్రజాజ్యోతి, మార్చి 7:** కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం జాతర రెండో రోజు సందర్భంగా ఆలయం వద్ద అగ్నిగుండాలు, తొక్కురు వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు అగ్నిగుండాలు తొక్కి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు బోనాలు సమర్పించి అమ్మవారిని సమర్పించారు.ఉదయం ఆలయ పూజారులు శివప్ప, రాజేష్, విగ్నేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన నిర్వహించి అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బోనాలను నెత్తిన మోసుకుంటూ డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా డిఎస్పి నరేందర్



గౌడ్ శనివారం నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి కౌడిపల్లి ఎస్ఐ అమర్ తో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజారులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.భక్తుల సౌకర్యార్థం ఈవో రంగారావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈవో రంగారావు మాట్లాడుతూ ఆదివారం బండ్ల ఊరేగింపు, సోమవారం పాచిపండ్ల ఊరేగింపు, పల్లకి సేవతో జాతర ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉపసర్పంచ్ మధుసూదన్ గౌడ్, రెనోవేషన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాములు, ప్రభాకర్ చారి, రాజశేఖర్, పర్వతాలు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు బండ సాయగౌడ్, చల్ల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు, అధికారులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# తునికి జాతరలో మెడికల్ క్యాంపును పరిశీలించిన డిప్యూటీ డిఎం హెచ్ ఓ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 7:** మండలం మండలం తునికి శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు శనివారం నాడు నర్సాపూర్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సృజన మెడికల్ క్యాంపును పరిశీలించారు క్యాంపులో మెడికల్ కిట్లు సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ



మెడికల్ క్యాంపుకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ఎప్పటికీ అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు అనంతరం అమ్మవారిని దర్శించుకోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సత్యమ్మ, హెచ్ ఈ అనిత, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, సూపర్వైజర్ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**- జహీరాబాద్ మండల్ ఎక్స యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హోలియ దాసరి రాములు**



**జహీరాబాద్, మార్చ్ 7(ప్రజా జ్యోతి న్యూస్):**పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఎక్స్ జహీరాబాద్ మండల్ అధ్యక్షుడు మేకల రాములు ముస్లిం సోదరులకుపవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు 17వ రోజులు పూర్తి అయిన సందర్భంగా జహీరాబాద్ పట్టణ, పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో ముస్లిం యువత ఎక్కువగా ఉపవాసాలు ఉండే అవకాశం ఉందన్నారు. ప్రతి ముస్లిం ఈ పవిత్ర రంజాన్ మాసంలో జకాత్ ఇవ్వటం ఆనవాయితీ అన్నారు. తద్వారా పేద ముస్లింలు కూడా పండుగ సంతోషంగా చేసుకునే అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. జకాత్ ఇవ్వడం ప్రతి ముస్లిం కనీస ధర్మం అన్నారు. జకాత్ స్వీకరించడానికి వచ్చే ముస్లింలను ఆదరించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పొంది అల్లాహుతాలు కృపకు పాత్రులవుతారని పిరానీ పీర్ గౌసే ఆజం దస్తగీర్ జెండా ఘనంగా రంజాన్ పండగ వేడుకలు జరుపుకుంటారని యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు హోలియా దాసరి రాములు అన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి

**సంగారెడ్డి జిల్లా, ప్రజాజ్యోతి, మార్చి 7:**




విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను ప్రతిభ చాటాలని ప్రిన్సిపల్ శ్రీమతి ప్రీతి పేర్కొన్నారు. సదాశివపేట జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన స్కూల్ ఎక్స్‌పోలో క్రీడలపై ప్రత్యేక ప్రాజెక్ట్ ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల్లో క్రీడల ప్రాముఖ్యత, శారీరక దృఢత్వంపై అవగాహన పెంచుతుందని స్పష్టం చేశారు. శారీరక విద్య ఉపాధ్యాయులు సాయి కిరణ్ మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు కాగా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. సైన్స్ టీచర్ రాణా ప్రతాప్ విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, మరియు డైరెక్టర్ అమరేంద్ర రెడ్డి, స్కూల్ ఎక్స్‌పో విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.



# పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, పక్కాగా చేపట్టాలి

- ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రత
- రెండో రోజు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు
- జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్





మెదక్ (ప్రజాజ్యోతి )06 మార్చి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్లు రెవిన్యూ సిబ్బందితో కలిసి కార్యాలయ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజులో భాగంగా కలెక్టరేట్ లో నిర్వహించిన పరిశుభ్రత ఫైళ్ళ క్రియారెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, వేగంగా పూర్తి చేయాలని హితవు పలికారు.మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవం తంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్షన్ సూపర్ ఇండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# దర్జీ సంజీవులు కూతురి ప్రధనం లో యువనేత సాగర్ శెట్కార్

నారాయణఖేడ్ మార్చ్7(ప్రజా జ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజికవర్గం లోని మనూర్ మండలం మాయి కోడ్ గ్రామానికి చెందిన దర్జీ సంజీవులు కూతురి ప్రధనం కార్యక్రమం లో కాంగ్రెస్ యువనేత సాగర్ శెట్కార్ పాల్గొని కాబోయే నూతనా వధువును



ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకుమార్,నాగల్గిద్దా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,షెల్గిర మాజీ సర్పంచ్ శ్రీశైలం,మాజీ ఎంపీటీసీ పురంజన్, దత్తు రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ ,గాండ్ల సుధాకర్,నాగరాజు వీర్ కుమార్ ( ప్రవీణ్ ) చిప్పే సంజీవులు, చిప్పే సంగమేశ్వర్ తదితరుపాల్గొన్నారు.

# అత్యవసరం అయితే తప్పా బయటకు రావద్దు వాతావరణ శాఖ సీరియస్ హెచ్చరికలు జారి

**సాధ్యమైన వరకు వదులు దుస్తులు. గొడుగు ఉపయోగించాలి**






కల్వ ర్. 7 మార్చి ట.ప్రజా జ్యోతి.: తెలంగాణలో రాష్ట్రంలో వేసవి భగభగలు మొదలయ్యాయి. ఫిబ్రవరి వరకు కాస్త అటు ఇటుగా ఉన్న వాతావరణం, మార్చి మొదటి వారం ముగిసేసరికి తన విశ్వరూపాన్ని చూపిస్తోంది.: ఉదయం 8 గంటలకే భానుడు ప్రతాపం చూపిస్తుండటంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.భాగ్యనగరంలోభానుడి మంటలు!హైదరాబాద్‌లో నేడు ఆకాశం చాలా క్లియర్‌గా ఉంటుంది, అంటే మేఘాల జాడ అస్సలు ఉండదు. దీనివల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకడంతో వేడి ఎక్కువగా అనిపిస్తుంది. మధ్యాహ్న సమయానికి నగరంలో ఉష్ణోగ్రతలు 35కీజ దాటే అవకాశం ఉంది. గాలిలో తేమ శాతం కేవలం 20% కన్నా తక్కువగా ఉండటం వల్ల చర్మం పొడిబారిపోయి, వాతావరణం ఉక్కపోతగా కాకుండా డ్రైగా అనిపిస్తుంది. రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20కీజ గా నమోదవుతున్నాయి, అంటే రాత్రుళ్లు కూడా ఉక్కపోత మొదలైనట్లే.జిల్లాల్లో పరిస్థితి.. రామగుండం, ఖమ్మంలో సెగలు!రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రామగుండం, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్ వంటి ప్రాంతాల్లో తెల్లవారుజామున కాస్త చల్లగా ఉన్నా, పది గంటలకే పరిస్థితి తలకిందులవుతోంది. మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పొడి గాలుల ప్రభావం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యువీ ఇండెక్స్ డేంజర్ బెల్స్‌నేడు హైదరాబాద్‌లోట అల్ట్రా వైలెట్ ఊఇండెక్స్ గుర్తించడం జరిగింది కావున ఎండలతో జాగ్రత్త.



# స్థానిక కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి**



జహీరాబాద్, మార్చ్ 7(ప్రజా జ్యోతి న్యూస్): మండల లీగల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి సంయుక్తంగా నిర్వహించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన సంప్రదాయం అని గుర్తు చేశారు. మహిళలు అన్నిరంగాల్లో రాణిన్చాలని సూచించారు. ప్రభుత్వం కూడా మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం ఇస్తుందని, వాటిని మహిళలందరు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సిబ్బందులకు, మహిళా న్యాయ మూర్తులకు శాలువాలతో సత్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# హెచ్‌వీపీసీ రంగంలో నవశకం.. విద్యార్థులే రేపటి భవిష్యత్తు

**- ముఖ్య అతిథిగా హాజరైన గ్లోబల్ ప్రెసిడెంట్ బిల్ మెక్వాడే**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాల రంగం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో హెచ్‌వీపీసీ సాంకేతికతకు డిమాండ్ భారీగా పెరిగిందని, ఈ రంగంలో విద్యార్థులే రేపటి భవిష్యత్తని ఆశ్రే అంతర్జాతీయ అధ్యక్షుడు బిల్ మెక్వాడే అన్నారు. శనివారం నర్సాపూర్ బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఎస్‌వీఈఎస్ విద్యార్థి శాఖ సంస్థాపన వేడుక–2026 ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్, హైదరాబాద్, ఎస్‌వీసీడబ్ల్యు భీమవరం శాఖలను ఆయన అధికారికంగా ప్రారంభించి, కొత్త కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బిల్ మెక్వాడే మాట్లాడుతూ.. విద్యాభ్యాసం నుంచి వృత్తిపరమైన ఎదుగుదల వరకు విద్యార్థులకు ఆశ్రే నిరంతరం అండగా ఉంటుందన్నారు. ఎస్‌వీఈఎస్ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ఈ శాఖల ఏర్పాటు ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సంపూర్ణ మద్దతునిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే మాట్లాడుతూ.. కళాశాలలో ఈ అంతర్జాతీయ వేదిక అందుబాటులోకి రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రే దక్కన్ చాప్టర్ అధ్యక్షుడు వేమారెడ్డి, రీజినల్ వీపీ డా. కపిలన్ ప్రసంగిస్తూ.. హెచ్‌వీపీసీ వ్యవస్థ అనేది మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాల కలయిక అని, పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇందులో అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌హెచ్‌ఆర్ఈ ప్రతినిధులు ఎన్.ఎం. సుధాకర్, సమన్వయకర్తలు డా. వి. మురళీకృష్ణ, డా. వరుణ్, డా. ముత్తలగు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా ఉత్సవాన్ని నిర్వహించి సన్మానించిన మండల విద్యాధికారి బి సురేష్



**కల్హే ర్. 7.మార్చి. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ మండలం లో మహిళా ఉపాధ్యాయులు అందరూ కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాధికారి దీ సురేష్ గారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అత్యున్నత చదువులు చదివి ఉన్నత పదవులలో ఉద్యోగాలు చేస్తున్నారు అంటే దానికి సావిత్రిబాయి పూలే కారణం అని, పురుషులతో ఏమాత్రం తీసుపోకుండా అవినీతి అక్రమాలను అడ్డుకుంటున్నారంటే దానికి వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ఆదర్శం అని, మాతృదేవోభవ అన్నారంటే ఈ సమాజ ం మాతృమూర్తులకు ఎంతగా ప్రాధాన్యత ఇచ్చిందో అర్థమవుతుందని ప్రతి మగవాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుంది. రామాయణంలో సీత శ్రీరామచంద్రునికి ఉండడానికి ఉదాహరణ. అలాగే నరకాసురుని వద కొరకు సహాయపడిన సత్యభామ కృష్ణుని వెంట ని సకల శుభాలు కలుగుతాయని అందుకొరకే స్త్రీ మహామూర్తి. నేటి అదునఖ యుగంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు ఆపరేషన్ సిద్దూర్ కార్యక్రమంలో చేపట్టిన కర్నూల్ సోఫియాగోరెషి.ఒక మహిళ ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్, రాజ్ కుమార్, రామ్ మోహన్ రావు,వాణిశ్రీ, జ్యోతి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# పట్టా భూముల్లోకి టీజిఐసి భూములు నుంచి వెళ్లొద్దంటూ అధికారుల హెచ్చరికలు

**- కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి అనుకొని ఉన్న పట్టా భూముల్లోకి పరిశ్రమ భూముల్లో నుంచి రహదారి**

**మనోహరాబాద్, మార్చ్, 07 ( ప్రజా జ్యోతి):**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ టి జి ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో అనుకొని ఉన్న పట్టా భూముల్లోకి ఏదేచ్ఛగా ఐల అధికారులు రోడ్డు రవాణా మార్గం నిర్వహిస్తున్నారు. ఇలా రోడ్డు మార్గంతో భూములు అమ్ముకోనికి కోట్లాది రూపాయల విలువతో భూముల విలువ పలుకుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. పక్క గ్రామమైన రంగయ్యపల్లి, కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి ఆనుకొని ఉండడంతో భూములకు ఈ పరిశ్రమల నుంచే రంగయ్యపల్లి పట్టా భూముల్లోకి రవాణా మార్గం ఏర్పాటు చేసుకున్నారు. చిత్తశుద్ధి లేని ఐల అధికారులు పట్టించుకోకపోవడం ఇలా పట్టా భూముల్లోకి ఎన్నో రహదారులు మార్గాలు ఎంచుకొని పరిశ్రమలను చూపించి భూములు అమ్ముతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. టీజీఐసీ వారు చర్యలు చేపట్టి వెంటనే రంగేపల్లి గ్రామ శివారు అయినా పారిశ్రామిక ప్రాంతానికి అనుకున్న భూముల పట్టా భూములకు రహదారి లేకుండా కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. వీలైనంత త్వరగా టిజిఐసి అధికారులు స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



**ఐల మేనేజర్ దుర్గాప్రసాద్ వివరణ :** కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతానికి అనుకొనున్న రంగాయపల్లి శివారు భూములకు పట్టా భూములకు కొండాపూర్ పరిశ్రమల నుంచి రోడ్డు మార్గం ఏర్పాటు చేయడంతో ఇష్ట రీతిలో మట్టిదంధతో పాటు పొలాల్లోకి వెళ్ళడానికి ఇతర పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేసిన వారు వెళ్లేందుకు రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకొని కార్లలో పెల్లి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంపై ఐల మేనేజర్ దుర్గాప్రసాద్ ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా తన వంతు బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

# మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆహార మహోత్సవము

**మునిపల్లి మార్చి 7 ప్రజాజ్యోతి:**
విద్యార్థులలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించేందుకు గాను మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆహార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల సంప్రదాయ మరియు ఆధునిక వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. పులిహోర, దద్దోజనం, ఉప్మా, బొబ్బట్లు, పాయసం, పండ్ల సలాడ్,రవ్వలడ్లు, పోలెలు,హల్వా,ఉప్మా, బిర్యానీ వంటి 50 రకాల వంటకాలని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ ఆహారోత్సవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతని తెలుసుకుని జంక్ ఫుడ్ కి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సంప్రదాయ వంటకాలను తీసుకుని ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి తెలియజేస్తూ మంచి పోషకవిలువలు కలిగిన ఆహార పదార్థాలని పరిచయం చేయడం తో పాటు విద్యార్థులలో స్నేహ



భావం పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులని అభినందించి, వారికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, పీఆర్ టీయూ ప్రధాన కార్యదర్శి సురేందర్, ఇతర ఉపాధ్యాయులు మధురిమ,కవిత,అరుణకుమారి,చంద్రమౌళి,బుష్రా,ముజఫరుద్దీన్ ,ఉషశ్రీ,నరేష్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రగతి ప్రణాళిక

**– చైర్ పర్సన్ రాధిక- వైస్ చైర్మన్ నరేష్ గౌడ్**






**మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) మార్చి 07:** మెదక్ పట్టణం లోని ప్రతి వార్డులో సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభిం చిందని మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ తెలిపారు. శనివారం పట్టణంలోని 6,7,8 వార్డులో కమిషనర్ శ్రీనివాస్ రేడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. వార్డు అధికారులు కౌన్సిలర్లతో కలిసి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రధాన సమస్యలైన డ్రైనేజ్ తడిపొడి చెత్త కార్యక్రమం పై ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరు కార్యక్రమంలో భాగస్వాములై పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హరిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం

**- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం**

**- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత**

**- దేశాయిపేట మెట్టు రాములు శర్మ**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 7ః**
మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,, పట్లోరి బాల కిషన్ రావు, తిరుపతిరావు, లింబాద్రి రావు, నితిన్ రావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లింగంపల్లి లక్ష్మి మాణిక్య రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## క్రౌన్ బీర్ పరిశ్రమలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహిళలకు ఘనంగా సన్మానం

కొండాపూర్ ప్రజా జ్యోతిః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మల్లెపల్లి క్రౌన్ బీర్ పరిశ్రమలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ రాజేష్ జక్కం, హెచ్.ఆర్ మేనేజర్ వైకుంఠం, యూనియన్ జనరల్ సెక్రెటరీ పరమేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, మల్లేశం కమిటీ మెంబర్స్ ఎర్రోళ్ల రవి, నాయిని రమేష్, లక్ష్మణ్, బి రవేష్, రామకృష్ణా రెడ్డి, అభిలాష్, అమృతమ్మ, మౌనిక, నీరజ ప్రభావతి, మహిళలందరికీ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది వారికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వడం జరిగింది.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని

### మహిళా సమైక్య భవనానికి భూమి పూజ నిర్వహణ

### కోడి గంగారాం సర్పంచ్

కల్హే ర్. 7.మార్చి. ట(ప్రజా జ్యోతిఃసంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్లో ఇందిరా శక్తి మహిళా సమైక్య భవనం నిర్మాణానికి శనివారం భూమి పూజ చేయడం జరిగింది సర్పంచ్ కోడి గంగారం. కోడి గంగారం మాట్లాడుతూ ప్రపంచానికి మూల స్తంభాలైన మహిళలకు అన్ని రకాల వారి యొక్క ఆరోగ్య శారీరిక మార్పులను గమనిస్తూ ప్రభుత్వం రకరకాల బతకాలని తీసుకొస్తుందని అట్టివాటిని వాళ్ళు ఉపయోగించుకోవాలని నేటి మహిళలు రేపటి మహిళా శక్తులను దేశ పౌరులను అందించే సంపూర్ణుడాలని పని పరిపూర్ణ మహిళగా చూడాలని ఆమె యొక్క బాధ్యతలను గుర్తించాలని తెలిపారు. అదేవిధంగా వికలాంగుల సంక్షేమ భవనం కూడా నిర్మిస్తున్నట్లు . తెలపడం జరిగింది. మహిళా సమాఖ్య భవన నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు సంజీవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు. భూరుగుల పోచయ్య, మహిపాల్ రెడ్డి, గైని దేవిదాస్, నారాయణ, నాగరాజు, సత్యనారాయణ, రవి, జ్ఞానేశ్వర్. తదితరులు ఉన్నారు.



## ఆడపిల్ల పెళ్లికి సర్పంచ్ సునీతమ్మ కానుక

### -పార్టీలతో సంబంధం లేకుండా సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సర్పంచ్

**అందోలు, మార్చి07, (ప్రజా జ్యోతి):** ఆడపిల్ల పెళ్లికి సర్పంచ్ సునీతమ్మ కానుకగా పట్టుచీరతో పాటు 6,116 రూ అందజేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ఆర్ఎంపీ సంగమేశ్వర్ కూతురు పెళ్లి శనివారం జరుగనుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, ప్రవీణ్, మహిపాల్, క్రిష్ణ, బాలయ్య, బాల్ రాజ్ లతో కలిసి పెళ్ళి కూతురు ఇంటికి వెల్లి డబ్బులు, పట్టుచీర అందజేసారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థిని మట్టికరిపించేందుకు సొంత మేనిఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలోకి దిగి ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలుపొందిన సునితమ్మ తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజల సంక్షేమం కోసం తమ కృషి జరుగుతుందని తెలిపారు. సొంత నిధులతో త్వరలో ఇతర హామీల అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో పెళ్లి కూతురు తల్లి రామకళ, తండ్రి సంగమేశ్వర్, మామ మచ్చెందర్, సత్తయ్య లు పాల్గొన్నారు.



# ప్రణాళికతోనే ప్రజాపాలన-ప్రగతి

**-ఖేడ్ మున్సిపల్ లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన**

**- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం**

**- ఎంపీససురేష్ కుమార్ శెట్కార్ ,ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి**





**నారాయణఖేడ్ మార్చ్ 07 (ప్రజా జ్యోతి):** ఈ సందర్భంగా ఎంపీ సురేశ్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్ధవంతంగా అమలు కావాలనన్నారు.ప్రతి శాఖ అధికారి సమయపాలన పాటిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యాక్షన్ ప్లాన్లో నిర్ణయించిన లక్షలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర నిధులను సక్రమంగా వినియోగించి నారాయణఖేడ్ పటనాని అభివృద్ధి పట్టణంగా మార్చడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. పట్టణంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు మంజూరు కావలసిన విధుల విషయంలో పార్లమెంట్ స్థాయిలో నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తానని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి మాట్లాడుతూ ముందుగా మహిళా మహారాణులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత చెరువు అయ్యే పారదర్శక ప్రజా పాలన పట్టణంలోని మౌలిక వసతుల అభివృద్ధి ప్రతి కుటుంబం వరకు ప్రభుత్వ పథకాలను చర్చే దిశగా 99 రోజుల కార్యచరణ ప్రణాళికను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా విని రక్షణ పరిష్కారానికి సంబంధించిన ఆదేశాలు అధికారులకు జారీ చేశారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, షానిటేషన్ తో పాటు విద్య, ఆరోగ్యా రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి వార్డు సమస్యలను వరాలవారీగా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలి

### సర్పంచ్ పొట్టేళ్ల చిన్న సాయిలు



**హవేలీ ఘనపూర్ ప్రజా జ్యోతి మార్చి 7:** మండల పరిధి లోని బురుగుపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్వహించే ప్రగతి ప్రజా పాలన 99రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలని సర్పంచ్ పొట్టేల చిన్న సాయిలు అన్నారు.శనివారం ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్వహించే 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధం కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు .గ్రామం అభివృద్ధిలో సాగాలంటే ప్రతి ఒక్కరు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు ,పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, జిపిఓ సాయిలు. ఏఈఓ స్వాతి. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాపై కఠిన చర్యలు

**- జిల్లాలో వాల్టా చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి**

**- అక్రమ రవాణా వాహనాలపై మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సంగారెడ్డి జిల్లాలో అక్రమంగా ఇసుక, కంకర, గ్రావెల్ రవాణాను కట్టుదిట్టంగా నియంత్రించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. వాల్టా చట్టంతో పాటు మోటార్ వాహనాల చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. శనివారం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, భూగర్భజల శాఖ అధికారులతో అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా నివారణపై చర్చించారు. జిల్లాలో వాల్టా చట్టం అమలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అవగాహన, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, ఎస్ఐఆర్ నమోదు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో ఇసుక, కంకర అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణాలో పాల్గొనే వాహనాలను సీజ్ చేసి మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఫిల్టర్ సాండ్ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సహజ ఇసుకకు బదులుగా కృత్రిమంగా ఇసుక తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇసుకను నిర్ణీత ధరలకే అందిస్తోందని, దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నారాయణఖేడ్, జోగిపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ల ద్వారా ఇసుకను నిర్ణీత ధరలలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లాలో ఇసుక కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వినియోగానికి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు. మొరం, గ్రావెల్ తవ్వకాలపై సాంకేతికంగా తనిఖీలు నిర్వహించి తవ్వకాల వివరాలు పరిశీలించాలని తెలిపారు. ఇప్పటివరకు నమోదు చేసిన అక్రమ రవాణా కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కుల, ఆదాయ, నివాస ధృవపత్రాల జారీ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై మండల, గ్రామ స్థాయిలలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా భూగర్భ శాఖ అధికారి ఎం. రఘుబాబు, రెవెన్యూ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా పలువురికి సన్మానం

**-పిఆర్ టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గాయత్రి**



**బయ్యారం,మార్చి 7. ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మండల వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష కృషి చేసిన అంగన్వాడీ టీచర్ అమల,వర్కర్ కల్పన,కరాటే టీచర్ దివ్య,ఎల్లమ్మ,ఉపేంద్ర, పద్మ,ఉప్పలమ్మా,కోటమ్మ,టైలర్ సుభద్రతో పాటు ఆర్టిసి కండక్టర్ నుపిఆర్ టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ యద్దనపూడి గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

మహిళల సంక్షేమం,సాధికారతను ఈసందర్భంగా వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం లక్ష్మన రావు,రమణమ్మ,సునీత, కరుణ, లావణ్య,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య




**అల్లాదుర్గం మార్చి 07 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. అప్పులు తీర్చలేక మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీపల్లి తండాలో శనివారం జరిగింది. ఎస్సై కుటుంబీకుల కథనం ప్రకారం మండల పరిధిలోని అప్పాజీపల్లి తండాకు చెందిన వడితే అనిల్ ( 27) ఉపాధి కోసం హైదరాబాదులో డ్రైవర్ గా పని చేస్తూ భార్య, కూతురు, కుమారుడుతో జీవనం సాగిస్తున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ సాగలేక అప్పులు చేయడంతో అప్పుల బాధ ఎలా తీర్చాలో తెలియక ఇటీవల నాలుగు రోజుల క్రితం స్వగ్రామమైన అప్పాజీపల్లి గిరిజన తండాకు చేరుకున్నాడు. నాలుగు రోజులుగా అందరితో కలిసిమెలిసి ఉన్నాడని తాండవాసులు తెలిపారు. చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డానని కుటుంబీకుల సమాచారంతో ఎస్సై శంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నాడు.శనివారం తండా సమీపంలోని గిద్దమ్మ చెరువు కట్టపై. మృతుని బైకు ఉండడంతో పోలీసులు అనుమానంతో గజ ఈతగాలతో చెరువులో గాలించగా మృతుడు అనిల్ ను చెరువులో నుండి పైకి తీశారు. మృతుని భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.

# ఇఫ్తార్ విందు

**జహీరబాద్, మార్చ్ 7( ప్రజా జ్యోతి న్యూస్):**



పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జహీరబాద్ నియోజకవర్గ ముస్లిం ప్రజలందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి ప్రత్యఖంగా నిరుపేద మైనారిటీ ముస్లిం ప్రజలందరికీ అందిస్తున్న ఈద్?ఖ?తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరబాద్ మునిసిపల్ ఛైర్మెన్ మహమ్మద్ యూనుస్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, పట్టణ అద్యక్షులు కండేం. నర్సింలు, వార్డు కౌన్సలర్ల్స్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఆర్డిఓ, యంఆర్ ఓ, తదితరులు పాల్గొన్నారు.

